www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 5 అక్టోబర్ 2025
5
తూర్పుగోదావరి

15లోగా ఎన్ఎంఎంఎస్ దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్(ఎన్ఎంఎంఎస్) పరీక్షకు ఈ నెల 15లోగా దరఖాస్తు చేసుకోవాలని డిఎస్ఇఒ కె.వాసుదేవరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు ప్రభుత్వ పరీక్షల కార్యాలయ వెబ్‌సైట్ www.bse.ap.gov.inలో అందుబాటులో ఉందని తెలిపారు. డిసెంబర్ 7న ఈ పరీక్ష జరుగుతుందన్నారు. ఈ పరీక్షకు అక్టోబర్ 15లోగా దరఖాస్తు చేసుకునేందుకు తుది గడువుగా నిర్ణయించారన్నారు. పరీక్ష రుసుం చెల్లింపునకు 16వ తేదీ చివరి తేదీ అని పేర్కొన్నారు. సంబంధిత పత్రాలతో ఈ నెల 18లోగా డిఇఒ కార్యాలయంలో దరఖాస్తును అందించాలని ఆయన తెలిపారు. విద్యార్థులు ఈ విషయాన్ని గుర్తించి వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు.

అసంపూర్తిగా రహదారులు

- గుంతలు గొప్పలతో ప్రయాణికుల అవస్థలు
- నిధుల కొరతతో నిలిచిన పనులు
- వర్షాలకు మరింత ఛిద్రం

ప్రజాశక్తి - గోపాలపురం

గోపాలపురం మండలంలో పలురోడ్లు అసంపూర్తిగానే నిలిచిపోయాయి. ఇటీవల కురుస్తున్న వర్షాలకు పనులు పూర్తికాక మరింత ఛిద్రంగా మారాయి. రోడ్డు ఎక్కాలంటేనే ప్రజలు భయపడే పరిస్థితి దాపురించింది. మండలంలో 65 కిలోమీటర్లు మేరకు ఆర్ అండ్ బి రోడ్లు ఉన్నాయి. గత ప్రభుత్వంలో వీటిలో 50 శాతం రోడ్లు వేశారు. కొన్ని పనులు మాత్రం పూర్తికాలేదు. పంచాయతీరాజ్ రోడ్ల పరిస్థితీ ఇలాగే ఉంది.

మండలంలో సుమారు 30 కిలోమీటర్ల మేర ఆర్ అండ్ బి రోడ్లు వేయాల్సి ఉంది. గోపాలపురం నుంచి దొండపూడి వరకు 12.2 కిలోమీటర్ల మేరకు ఆర్ అండ్ బి రోడ్డు ఉంది. ప్రస్తుతంది ఇది పూర్తిగా శిథిలావస్థలో ఉంది. 2024లో వైసిపి సర్కారు హయాంలో దొండపూడి నుంచి తొక్కిరెడ్డిగూడెం వరకు 8కిలోమీటర్ల మేర రూ.2.50 కోట్లతో పనులు చేశారు. 4.2 కిలోమీటర్ల మేర రోడ్డు వేయాల్సి ఉంది. కూటమి సర్కారు కాలంలో మిగిలిని 4.2 కిలోమీటర్ల రోడ్డుకు మరమ్మతులు చేసి చేతులు దులిపేసుకున్నారు. దీన్ని పూర్తిగా నిర్మించేందుకు రూ.1.50 కోట్లు అవసరం.

జగన్నాథపురం నుంచి భీమోలు వరకు సుమారు 15 కిలోమీటర్లు మేర ఆర్ అండ్ బి రోడ్డు ఉంది. దీన్ని పదేళ్ల క్రితం నిర్మించారు. ప్రస్తుతం పూర్తిగా ధ్వంసమైంది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రూ.40 లక్షలతో మరమ్మతులు చేసి వదిలేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు ప్రస్తుతం రోడ్డు గుంతలమయంగా మారింది.

తాళ్లపూడి మండలం గజ్జరం నుంచి గోపాలపురం మండలం హుకుంపేట వరకు 13.5 కిలోమీటర్లు మేరకు ఆర్ అండ్ బి రోడ్డు ఉంది. దీన్ని కూడా పదేళ్ల క్రితమే నిర్మించారు. పలు ఫ్యాక్టరీలకు వెళ్లే వాహనాలు, కార్మికులు ఇదే రోడ్డుగుండా రాకపోకలు సాగిస్తున్నారు. దీంతో ఈ రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. వైసిపి సర్కారు హయాంలో ప్రభుత్వ నిధులు, ఫ్యాక్టరీ యాజమాన్యాల నిధులు రూ.12.30 కోట్లతో గజ్జరం నుంచి సగ్గొండ పంచాయతీ గోపవరం వరకు 7.6 కిలోమీటర్ల మేర రోడ్డును వేశారు. గోపవరం నుంచి హుకుంపేట వరకు సుమారు 6 కిలోమీటర్లు రోడ్డు వేయకుండా అసంపూర్తిగా ఆపేశారు. మిగిలిన ఆరు కిలోమీటర్ల పనులకు గాను సుమారు రూ.3 కోట్లు అవసరం.

గోపాలపురం నుంచి భీమోలుకు 6 కిలోమీటర్ల మేర పంచాయతీరాజ్ రోడ్డు ఉంది. 2023లో రూ.1.70 కోట్ల జడ్‌పి నిధులతో 5.2 కిలోమీటర్లు మాత్రమే రోడ్డు నిర్మాణం చేపట్టారు. మిగిలిన 800 మీటర్లు రోడ్డు వేయకుండా వదిలేశారు.

ప్రమాదాలకు నిలయంగా...

వెంకటాయపాలెం నుంచి కుమారదేవం ఆర్ అండ్ బి రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారింది. వెంకటాయపాలెం శివారు కొవ్వాడ కాలువ వంతెన దాటిన తర్వాత సుమారు పది మీటర్ల పొడవున రోడ్డులో సగభాగం రెండు అడుగుల లోతుకు దిగబడింది. దీంతో వాహనదారులు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారు. ఇటీవల రాఖీ పండుగ రోజున చెల్లికి రాఖీ కట్టేందుకు ఒక యువకుడు బయలు దేరాడు. మరొక వ్యక్తి ఓ శుభకార్యానికి వెళ్లాడు. బైకులపై వెళ్తున్నవారు రోడ్డు దిగిపోయిన విషయాన్ని గుర్తించకపోవడంతో ఎదురెదురుగా ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో ఇరువురు అక్కడికక్కడే మృతి చెందారు. ఇలాంటి ప్రమాదాలు ఇక్కడ పరిపాటిగా మారిపోయాయి. ఎంతో మంది వికలాంగులుగా మారారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి రహదారులను నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

జగన్నాథపురం బీమోలు రహదారి

గజ్జరం గోపాలపురం రహదారి

గోపవరం-హుకుంపేట రహదారి

ప్రతిపాదనలు పంపించాం...

మండలంలో మేజర్ డిస్ట్రిక్ట్ (ఆర్ అండ్ బి) రోడ్లు మొత్తం 57.6 కిలోమీటర్లు మేర వరకూ విస్తరించి ఉన్నాయి. 2020-24 మధ్య కాలంలో 27.8 కిలోమీటర్ల వరకు రోడ్లు వేశాం. ఇంకా సుమారు 30 కిలోమీటర్ల మేర రహదారులను నిర్మించాల్సి ఉంది. వీటికి రూ.12 కోట్ల వరకు నిధులు అవసరం. ఈ మేరకు ప్రభుత్వానికి నివేదిక పంపించాం. నిధులు రాగానే పనులు చేపడతాం.

- బివి.రమణ, ఆర్ అండ్ బి డిఇఇ

కాపవరంలో బొప్పాయి తోటను పరిశీలిస్తున్న బ్రెజిల్ బృందం

గ్రామాల్లో బ్రెజిల్ బృందం పర్యటన

ప్రకృతి సాగు పద్ధతుల పరిశీలన

ప్రజాశక్తి - కొవ్వూరు, పెరవలి

బ్రెజిల్ ప్రతినిధుల బృందం శనివారం కొవ్వూరు మండలంలో పర్యటించింది. ప్రకృతి వ్యవసాయం, వినూత్న పద్ధతులు, రైతు సాధికారతపై ప్రత్యక్ష అనుభవాల కోసం బ్రెజిల్, యుఎఇ, శ్రీలంకకు చెందిన 30 మంది నిపుణుల బృందం రాష్ట్రంలో పర్యటిస్తుంది. రైతు సాధికార సంస్థ, నౌ పార్టనర్స్ ఆధ్వర్యంలో ఈ పర్యటన సాగింది. నౌ సంస్థ జర్మనీకి చెందిన అంతర్జాతీయ వ్యాపారవేత్త వాల్టర్ లింక్ స్థాపించారు. ఆయన స్వయంగా ఈ పర్యటనలో పాల్గొన్నారు. ఆయనతో పాటు బ్రెజిల్ మంత్రిత్వ శాఖకు చెందిన వివియన్, సాంద్రో కూడా బృందంలో ఉన్నారు. బృందాన్ని రెండు గ్రూపులుగా విభజించారు. ఈ గ్రూపులు ముక్కామల, కాపవరం గ్రామాలను ఈ బృందాలు సందర్శించాయి. మొదటి బృందం పెరవలి మండలం ముక్కమాలలో రైతులు అనుసరిస్తున్న ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పరిశీలించింది. బంద సభ్యులు అన్నపూర్ణ నాన్ పెస్టిసైడల్ మేనేజ్‌మెంట్ షాపు వద్ద ప్రకృతి వ్యవసాయ 9 సార్వత్రిక సూత్రాల చక్రాన్ని సందర్శించారు. అనంతరం ఘన జీవామతం, కోడిగుడ్డు, నిమ్మరసం ద్రావణం తయారీ విధానం, వినియోగంపై అవగాహన పొందారు. జి.వెంకటేశ్వర్లు నిర్వహిస్తున్న డ్రమ్ సీడర్‌తో వరి సాగును వీక్షించి, కలుపు నియంత్రణ, కూలీల ఖర్చు తగ్గింపు, సమయపాలన వంటివాటిపై చర్చించారు. డ్రోన్ స్ప్రేయింగ్‌ను వీక్షించారు. అనంతరం పి.రామకృష్ణ నిర్వహిస్తున్న పామాయిల్, వక్క, అరటి సాగు నమూనాలను పరిశీలించారు. ఈ ఉత్పత్తులకు ఉన్న మార్కెట్ డిమాండ్ గురించి తెలుసుకున్నారు.

రెండో బృందం కొవ్వూరు మండలం కాపవరంలో పర్యటించింది. దేశీయ విత్తనాల పాత్ర, గట్టు విస్తరణ ద్వారా రైతులు పంట వైవిధ్యం పెంచి అదనపు ఆదాయం పొందుతున్న విధానం ప్రతినిధులను ఆకట్టుకుంది. అంతర పంటలను బృందం పరిశీలించింది. అనంతరం సత్యనారాయణ నిర్వహిస్తున్న 13 ఎకరాల హార్టికల్చర్ పాలీ క్రాపింగ్ క్షేత్రాన్ని ప్రతినిధులు సందర్శించారు. సైన్స్ అండ్ అకాడమీ థీమాటిక్ లీడ్ సుధాకర్ నేతృత్వంలో ప్రతినిధులు రైతు శాస్త్రవేత్తలతో పంట ఆరోగ్యం, నేల ఆరోగ్యం, చీడపీడల నియంత్రణ, పంట వ్యర్థాల నిర్వహణ వంటి అంశాలపై చర్చించారు. బ్రిక్స్, ఫ్లాక్టోమీటర్ ద్వారా మొక్కల ఆరోగ్యం, పోషకాలను తెలుసుకునే విధానాన్ని పరిశీలించారు. అనంతరం వారు స్వయం సహాయక సంఘాల మహిళలతో సమావేశమయ్యారు. ప్రకృతి వ్యవసాయంలో వారి పాత్రను ప్రశంసించారు. అనంతరం ధర్మవరం గ్రామంలో పి.గోపాలకృష్ణ "ఎనీ టైమ్ మనీ" నమూనా, ఆకుల వీర మణికంఠ నిర్వహిస్తున్న డ్రం సీడర్ వరి సాగును సందర్శించారు. ఈ పర్యటనలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సుధాకర్, జాకీర్, స్వాతి, హుమయున్, ప్రకాష్, హేమ సుందర్, మధు మోహన్, నాగ ప్రమీలరాణి, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ తాతారావు, జిల్లా వ్యవసాయ అధికారి మాధవరావు, ఉప వ్యవసాయ సంచాలకుడు శ్రీనివాస్, ఎఒ గంగాధర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న జిఎం

చాగల్లులో కెనరా బ్యాంక్ శాఖ ప్రారంభం

ప్రజాశక్తి - చాగలు

చాగల్లులో కెనరా బ్యాంకు నూతన శాఖను ఆ బ్యాంకు జనరల్ మేనేజర్ విజయలక్ష్మి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు, వ్యాపారులు సహా అన్ని వర్గాల ప్రజలకు మెరుగైన సేవలను అందించడమే లక్ష్యంగా బ్యాంకు పని చేస్తుందన్నారు. డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎం.మాధవ రావు మాట్లాడుతూ అన్ని రకాల సేవలు తమ బ్యాంకులో అందుతాయన్నారు. బంగారంపై రుణాలు, పంట రుణాలు, ముద్ర లోన్ వంటి అన్ని రకాల సేవలు అభిస్తాయన్నారు. బ్రాంచ్ మేనేజర్ ప్రవీణ మాట్లాడుతూ బ్యాంకు అభివృద్ధికి అన్ని విధాలా సహకరించాలని కోరారు. టిడిపి నాయకులు కొటారు అశోకబాబా మాట్లాడుతూ రైతులు, కౌలు రైతులు, వ్యాపారులను ప్రోత్సహించే విధంగా బ్యాంకు సిబ్బంది సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కరటూరి సతీష్, వర్తక సంఘం ప్రముఖులు గ్రంధి రాంబాబు, వెంచర్ల గణేష్, ఎంపిటిసి మాజీ సభ్యులు గంద్రోతు సూర్యనారాయణ, మాజీ ఉప సర్పంచ్ ముల్లపూడి ఉదయభాస్కర్, లయన్స్‌క్లబ్ ప్రముఖులు పిచ్చుకల వెంకట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

11,915 మంది ఆటో డ్రైవర్లకు లబ్ధి

రూ.17.87 కోట్ల ఆర్థిక సాయం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

జిల్లాలో 11,915 మంది ఆటోడ్రైవర్లకు 'ఆటో డ్రైవర్ల సేవలో' భాగంగా రూ.17.87 కోట్ల ఆర్థిక సాయం అందించామని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. శనివారం ఆనం కళాకేంద్రంలో 'ఆటో డ్రైవర్ల సేవలో' జిల్లా స్థాయి కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలుత కంబాల చెరువు వద్ద సిఎం చంద్రబాబు చిత్ర పటానికి పాలాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అక్కడి నుంచి ఆటోనడుపుకుంటూ కళాకేంద్రంకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఇందులో భాగంగా ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేల చొప్పును అందిస్తున్నామన్నారు. మెగా డిఎస్‌సిలో 16వేల టీచర్ పోస్టులను భర్తీ చేశామని తెలిపారు. అన్నా క్యాంటీన్లో పేదలకు అన్నం పెడుతున్నామన్నారు. అన్నదాత సుఖీభవలో భాగంగా రైతులకు ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు. తల్లికి వందనంతో ప్రతి విద్యార్థి తల్లి ఖాతాలో రూ.15వేలు జమేశామన్నారు. మహిళలకు ఉచిత బస్సు సర్వీలను ప్రారంభించామన్నారు. దీపం-2 ద్వారా మహిళలకు ఏడాదికి మూడు సిలిండర్లను ఉచితంగా అందిస్తున్నామన్నారు.

కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ జిల్లాలో 11,915 మంది ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ.17.87 కోట్లను సాయంగా అందించామన్నారు. అర్హులెవరికైనా అందకపోతే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం ఎంఎల్‌సి సోము వీర్రాజు, ఎంఎల్‌ఎ ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెసి వై.మేఘస్వరూప్, రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ, జిల్లా రవాణా అధికారి ఆర్.సురేష్, ఆటో డ్రైవర్లు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు .

కొవ్వూరు : ఆటో రిక్షా, మ్యాక్సీ క్యాబ్, మోటార్ క్యాబ్ డ్రైవర్లకు ఏటా రూ. 15వేలు ఆర్థిక సాయం అందించి ప్రభుత్వం అండగా నిలిచిందని ఎంఎల్‌ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. కొవ్వూరు లీటరరీ క్లబ్ కళ్యాణ మండపంలో శనివారం నిర్వహిం చిన ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభోత్సవ సభలో ఆయన మాట్లాడారు. హామీని నెరవేర్చినందుకు సిఎం చంద్రబాబుకు ఆటో డ్రైవర్ల తరపున ధన్య వాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ద్విసభ్య కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ, జొన్నలగడ్డ సుబ్బరాయుడు చౌదరి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ సూరపనేని చిన్ని, నాయకులు సూర్యదేవర రంజిత్, దాయన రామకష్ణ, రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

నిడదవోలు : ఆటో కార్మికులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆటో డ్రైవర్స్ సేవలో కార్యక్రమం శనివారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. నిడదవోలు, ఉండ్రాజవరం, పెరవలి మండలాల నుంచి ఆటో డ్రైవర్లు హాజరయ్యారు. మంత్రి దుర్గేష్ గుంటూరు కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్లిపోవడంతో మున్సిపల్ ఛైర్మన్, కమిషనర్, అధికారుల చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని నిర్వమించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి కె.సతీష్, మండల ప్రత్యేక అధికారి ఎ.దుర్గేశ్, మున్సిపల్ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ, జనసేన మండలాధ్యక్షుడు పోలిశెట్టి వెంకట రత్నం, మున్సిపల్ కమిషనర్ టి.కృష్ణవేణి పాల్గొన్నారు.

గోపాలపురం : నియోజకవర్గంలో ఉన్న ఆటో డ్రైవర్లకు ప్రమాద బీమా అందిస్తామని ఎంఎల్‌ఎ మద్దిపాటి వెంకటరాజు అన్నారు..శనివారం ఎఎంసి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమాన్ని ఎంఎల్‌ఎ ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం అందించిన సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తన జీతంతో ఆటో కార్మికులకు బీమా చేయిస్తానని హామీ ఇచ్చారు. ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే తనకు ఫోన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి పి.భాగ్యవతి, బ్రేక్ ఇన్‌స్పెక్టర్ సిహెచ్.వెంకటరమణ, ఇన్‌ఛార్జి ఎంపిడిఒ ఆర్.సుజాత, ఎంపిపి ఉండవల్లి సత్యనారాయణ, జడ్‌పిటిసి కె.లలిత, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి దొడ్డిగర్ల సువర్ణరాజు, టిడిపి మండల అధ్యక్షులు కె.రాము, పంచాయతీ కార్యదర్శులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గోపాలపురంలో మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ మద్దిపాటి వెంకట్రాజు

కొవ్వూరులో ఆటో నడుపుతున్న ఎంఎల్‌ఎ ముప్పిడి వెంకటేశ్వరావు

చెక్కు అందిస్తున్న మంత్రి నిమ్మల రామానాయుడు

అంబేద్కర్ చౌక్ వద్ద నిరసన తెలుపుతున్న కెవిపిఎస్ నాయకులు, కార్యకర్తలు

అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన వారిని శిక్షించాలి

ప్రజాశక్తి - నిడదవోలు

చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు నియోజక వర్గం వెదురుకుప్పం మండలం దేవళంపేట ప్రధాన కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి నిప్పుపెట్టిన దుండగులను కఠినంగా శిక్షించాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వల రాంబాబు డిమాండ్ చేశారు. ఈ ఘటనకు నిరసనగా నిడదవోలులో అంబేద్కర్ చౌక్ వద్ద కెవిపిఎస్ ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వమించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరపాలన్నారు. ప్రజల మధ్య చిచ్చు పెట్టడానికి చేసిన ప్రయత్నమే ఇది అన్నారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలో పథకం ప్రకారమే ఈ ఘటన చోటు చేసుకుందన్నారు. ఈ కుట్ర వెనుక ఎంతటి వారున్నా కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గండి శ్రీనివాస్‌రావు, కె.ప్రసాద్, పి.కృష్ణపవన్, పోసి తదితరులు పాల్గొన్నారు.

బాణసంచా గొడౌన్‌లో తనిఖీలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఎస్‌పి నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు జిల్లాలో పలుచోట్ల బాణసంచా గొడౌన్లు, షాపుల్లో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ బాణసంచా తయారీ, నిల్వ కేంద్రాలు, దుకాణాల వద్ద ప్రభుత్వ నిబంధనల ప్రకారం జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బాణసంచా నిల్వలు, తయారీ, విక్రయాలు చేసే వారు తప్పని సరిగా అనుమతులు పొందాలన్నారు. నివాస ప్రాంతాలకు దూరంగా ఈ కేంద్రాలను నిర్వహించుకోవాలన్నారు. ఫైర్ సేఫ్టీ ప్రికాషన్స్ అన్నింటిని తప్పనిసరిగా పాటించాలన్నారు. అగ్ని ప్రమాదాలు సంభవిస్తే తీసుకోవాల్సిన చర్యలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతీ దుకాణం వద్ద అగ్నిమాపక యంత్రాలు, తగినంత పొడి ఇసుక, కావాల్సిన నీరు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. ఈ కేంద్రాల్లో మైనర్లను పనుల్లో పెట్టుకోరాదన్నారు. లైసెన్సు లేకుంటే చర్యలు తప్పవన్నారు. అధికారులు సూచించిన సమయంలోనే విక్రయాలు జరపాలన్నారు.

కార్టూ'నిజం'



ఎంఎల్‌ఎ సారూ... ఇదేం తీరు...

పరిష్కారానికి నోచుకోని ప్రధాన సమస్యలు
కడియంలో రెండో వంతెనకు మంగళం
తాజా ప్రకటనతో సర్వత్రా విమర్శలు

ప్రజాశక్తి-కడియం

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయ నాయకుల్లో ఆయన ఒక సీనియర్ నేత. వరుసగా పదిసార్లు పోటీ చేసి ఏడు సార్లు గెలుపొందిన రికార్డు ఆయనది. కొద్దికాలం మంత్రిగా పని చేసిన అనుభవమూ ఆయన సొంతం. రాజమహేంద్రవరం నియోజకవర్గంలో సుదీర్ఘకాలం సేవలందించి అనుకోని పరిస్థితుల్లో రూరల్‌కు వలసొచ్చి వరుసగా మూడుసార్లు ఎన్నికయ్యారు. మూడు దఫాల్లో రెండు సార్లు అధికారపక్షంలో ఎంఎల్‌ఎగా కొనసాగారు. అయినప్పటికీ నియోజకవర్గ అభివృద్ధిపై ఆయన పూర్తిస్థాయిలో దృష్టిపెట్టిన దాఖలాలు తక్కువనే విమర్శలున్నాయి. ఆయన మనసంతా రాజమహేంద్రవరంపైనే ఉందనడానికి అనేక ఉదాహరణలు. సమస్యలు వలయంగా మారిన కడియం మండలానికి శాశ్వతమైన పనులు చేసింది బహు తక్కువ. 1,200 ఎకరాల ఆవ రైతుల ముంపు నివారణకు శాశ్వతమైన చర్యలు నేటికీ లేవు. అన్నా క్యాంటీన్, ఇంటర్మీడియట్ జూనియర్ కాలేజీ, డిగ్రీ కళాశాలల ఏర్పాటు వంటి వాటిని పూర్తిగా విస్మరించారు. కడియం-వీరవరం రోడ్డు, కడియం - బుర్రిలంక రోడ్డు విస్తరణ ఊసే లేదు. రైతు బజారు, విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం వంటి అనేక సమస్యలకు నేటికీ పరిష్కారం లేదు.



కడియం రెండో వంతెన నిర్మాణం లేనట్టే...

90 సంవత్సరాల క్రితం బ్రిటిష్ హయాంలో బొబ్బిలి బ్రిడ్జ్ నిర్మాణం జరిగింది. దీంతో వేమగిరి మినహా, మిగతా అన్ని గ్రామాల ప్రజలతో పాటు మండపేట, ఆలమూరు, రావులపాలెం వంటి మండలాల ప్రజలు ఈ వంతెన మీదుగానే రాకపోకలు సాగించేవారు. 2004 - 2009 మధ్య మంత్రిగా పనిచేసిన జక్కంపూడి రామ్మోహన్‌రావు మండలంలో అనేక వారధులు నిర్మించడంతోపాటు బొబ్బిలి బ్రిడ్జ్ శిథిలావస్థకు చేరుకోవడంతో దాని ప్రక్కనే మరో బ్రిడ్జి నిర్మించడంతో రాకపోకలు మరింత సులభతరమైంది. తదుపరి పాలకులు, అధికారులు పాత వంతెనపై దృష్టి పెట్టకపోవడంతో కుంగిపోయింది. మరమ్మతులు కూడా చేపట్టక పోవడం, అనంతరం పూర్తిగా తొలగించడంతో రాకపోకలకు కొత్త వంతెనే ఏకైక మార్గమైంది. దీని వల్ల నిత్యం ఇక్కడ ట్రాఫిక్ సమస్య తలెత్తుతుంది.

నర్సరీ మొక్కలు, ఇతర ఉత్పత్తులను తరలించడానికి కొత్త వంతెననే ఉపయోగిస్తున్నారు. 30 నుంచి 40 టన్నుల బరువుగల వందలాది నర్సరీ మొక్కల లారీలు ఎగుమతులు, దిగుమతులు నిమిత్తం యదేచ్ఛగా తిరుగుతూ, ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నాయి. దీంతో కడియంలో రెండవ వంతెన నిర్మించాల్సిన అవసరం ఏర్పడింది. దీనిపై గతంలోనే రెండు చోట్ల (కడియం లోనే) నిర్మించేందుకు ప్రతిపాదనలు జరిగాయి. ఈ విషయాన్ని ఇటీవల జరిగిన మండల సమావేశంలో వైసిపి నేతన గిరజాల బాబు ఎంఎల్‌ఎ గోరంట్ల బుచ్చయ్య చౌదరి దృష్టికి తీసుకెళ్లారు. ఏ మాత్రం అవసరం లేని కడియపు సావరం, మాధవరాయుడుపాలెం గ్రామాల శివారు ప్రాంతంలో (ఇరు గ్రామాల శ్మశానాలను ఆనుకుని ఉన్న నిర్మానుష్య ప్రాంతంలో) కొత్త వంతెన నిర్మించేందుకు సన్నాహాలు జరుగుతున్నట్టు ఎంఎల్‌ఎ తెలిపారు. ఇది మండల వ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసింది. ఒక నాయకుడు నిర్మించే కళ్యాణ మండపం అభివృద్ధి కోసం, ఆయన ఒత్తిడితోనే ఎంఎల్‌ఎ ఇటువంటి నిర్ణయం తీసుకుంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. కొందరి కూటమి నాయకులు సైతం ఎంఎల్‌ఎ నిర్ణయాన్ని తప్పుబడుతున్నారు. కూటమి నేతలు, నర్సరీ రైతులు సమస్యను ఎంఎల్‌ఎ దృష్టికి తీసుకెళ్లి కడియం లోనే వంతెన నిర్మించేందుకు ఒప్పించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని మూలస్థాన అగ్రహారం వద్ద 216ఎ జాతీయ రహదారిపై శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... ఊబలంక పరిధిలోని తోకలంక గ్రామానికి చెందిన గుత్తుల విజయరాజు(30) జొన్నాడలోని నర్సరీలో పనులు నిర్వహించుకునే అతని తండ్రి శ్రీనివాస్‌కు శుక్రవారం రాత్రి భోజనం తీసుకెళ్లాడు. అనంతరం అతని ద్విచక్రవాహనంపై ఇంటికి పయనమయ్యాడు. ఈ తరుణంలో గుర్తు తెలియని వాహనం అతన్ని ఢీకొట్టి వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో విజయరాజు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ జి.నరేష్ తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించామని తెలిపారు.

భవనం పైనుంచి పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - కొవ్వూరు

ఐ.పంగిడి గ్రామానికి చెందిన రాజుల పార్టీ నాగబాబు(32) భవనం పైనుంచి జారిపడి శనివారం మృతి చెందాడని కొవ్వూరు రూరల్ ఎస్ఐ కె.శ్రీహరిరావు తెలిపారు. నాగబాబు తన ఇంటిపై అంతస్తుపై నిద్రిస్తున్నాడు. అర్ధరాత్రి కాలకృత్యాలు నిమిత్తం లేచి ప్రమాదవశాత్తు భవనంపై నుంచి జారి పడ్డాడు. భవనానికి పిట్టగోడ లేకపోవడంతో నాగబాబు జారిపడినట్లు ఎస్ఐ తెలిపారు. తీవ్ర గాయాలనైన ఆయన్ని కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మృతి చెందాడు. మృతునికి భార్య, కుమార్తె ఉన్నారు. ప్రస్తుతం వారు నాగబాబుతో వేరుగా ఉంటున్నారని ఆయన తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేశామన్నారు.

ప్రమాదానికి గురైన కారు

కారును ఢీకొన్న బస్సు

ప్రజాశక్తి - సీతానగరం

రఘుదేవపురం గ్రామ శివారు విశాఖ డెయిరీ సమీపంలో ఆర్‌టిసి బస్సు మితిమీరిన వేగంతో వచ్చి ఒక కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు అదుపు తప్పి రహదారి పక్కన ఉన్న తుప్పల్లోకి దూసుకుపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో ఘటనా ప్రాంతంలో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం జరుగలేదు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాదం జరిగిన తీరుపై దర్యాప్తు చేపట్టారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు

ప్రజాశక్తి - గొల్లప్రోలు

మండలంలో ఒక వ్యక్తి అదృశ్యంపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం..మండలంలోని దుర్గాడ గ్రామం అంబేద్కర్ వీధికి చెందిన ముర్రే రామకృష్ణ గత కొంతకాలంగా మానసిక వ్యాధితో బాధపడుతున్నాడు. గత నెల 24వ తేదీన ఇంటి నుంచి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో బంధువుల ఇళ్లలో పరిసర ప్రాంతాల్లో వెతికినప్పటికీ రామకృష్ణ ఆచూకీ లభించలేదు. దీంతో ఆయన భార్య ముర్రే ఎల్లవతి ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎన్.రామకృష్ణ తెలిపారు.

పలువురిపై బైండోవర్ కేసులు

ప్రజాశక్తి-గోకవరం

గోకవరంలో శ్రీ దుర్గా అమ్మవారి రథయాత్ర సందర్భంగా శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని ముందస్తుగా పలువురిని బైండోవర్ చేసినట్టు ఎస్ఐ పవన్‌కుమార్ తెలిపారు. గతంలో రథయాత్రలో సామాన్య ప్రజలకు ఇబ్బంది కలిగించి కేసుల్లో ఉన్నవారిని పోలీస్ స్టేషన్‌కు పిలిపించి అవగాహన కల్పించారు. ఆదివారం జరిగే ఊరేగింపులో పాల్గొనకుండా ఉండాలని ముందస్తు నోటీసును జారీ చేశామని తెలిపారు. వారిని తహశీల్దార్ వద్ద హాజరు పరిచి బైండోవర్ చేశామన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

బాధితులను పరామర్శిస్తున్న అభిరామ్

పలువురికి అభిరామ్ పరామర్శ

ప్రజాశక్తి - సీతానగరం

మండలం పలు కుటుంబాలను టిడిపి యువ నాయకుడు పెందుర్తి అభిరామ్ శనివారం పరామర్శించారు. వంగలపూడిలో ఇటీవల అనారోగ్యానికి గురైన వారిని, అదేవిధంగా మృతి చెందిన పలు కుటుంబాలను పరామర్శించారు. ఈదురుమిల్లి మురళీకృష్ణ ఇటీవల కిడ్నీ సమస్యతో బాధపడుతూ ఇంటి వద్ద చికిత్స పొందుతున్నాడు. సూరెడ్డి సత్యవేణి ఇటీవల కాలంలో మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. గద్దె శ్రీనివాస్ తండ్రి గద్దె అబ్బులు ఇటీవల మతి చెందారు, అలాగే గద్దె గాంధీ ఇటీవల కాలంలో మృతి చెందారు వారి కుటుంబ సభ్యులను అభిరామ్ పరామర్శించారు. ఆయన వెంట టిడిపి సీనియర్ నాయకులు గద్దె సురేష్, టిడిపి సీనియర్ కార్యకర్త జ్ఞానం పోసియ్య, పలువురు టిడిపి కార్యకర్తలు ఉన్నారు.

ఘనంగా సామూహిక సీమంతాలు, అన్నప్రాసనలు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ఉండ్రాజవరంలో 'పోషణ్ మహా' కార్యక్రమంలో భాగంగా శనివారం సిడిపిఒ ఆషా రోహిణి ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు, అన్నప్రాసనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పోషకాహారంపై అవగాహన కల్పించారు. గర్భిణులకు నూతన వస్త్రాలు, గాజులు, పండ్లు, మిఠాయిలు, ఆకుకూరలు, చిన్నారులకు అన్నప్రాసన గిన్నెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విఆర్ఒ, అంగన్‌వాడీలు, ఎఎన్ఎంలు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

ప్రచార ఆర్భాటంగా జిఎస్‌టి 2.0

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జిఎస్‌టి 2.0 ప్రచార ఆర్భాటానికే పరిమితమైంది. ఉన్నతాధికారుల ఆదేశాలతో అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది ఈ ప్రచారంలో భాగస్వాములవడం విమర్శలకు దారి తీస్తోంది. ప్రజలకు ఒరిగిందేమీ లేకపోయినా పాలకుల మెప్పుకోసమే పని చేస్తున్నారనే విమర్శలు పెద్దఎత్తున వినిపిస్తున్నాయి. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత జిఎస్‌టి బాదుడుకు తెరలేపిన విషయం విధితమే. పప్పులు, నూనెలు, వ్యవసాయ పనిముట్లు అనే తేడా లేకుండా కొన్నేళ్లుగా అన్ని రకాల వస్తువుల పైనా జిఎస్‌టి పేరుతో వసూలు చేశారు. జిఎస్‌టితో సామాన్యుల గోళ్లూడపీకిన బిజెపి ప్రభుత్వం ఎట్టకేలకు కాయ కల్ప చికిత్స చేపట్టింది. ఈ నేపథ్యంలో జిఎస్‌టి 2.0ను తెరపైకి తెచ్చింది. శ్లాబుల్లో స్వల్ప మార్పులు తీసుకొచ్చి ప్రజలను మభ్య పెట్టేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఈ ప్రయత్నం ఆశించిన స్థాయిలో ఫలితాన్ని ఇవ్వకపోవడాన్ని జీర్ణించుకోలేకపోతోంది. ఈ పన్నుల తగ్గింపు అంటూ అధికారులు చేస్తున్న ప్రచారానికి, మార్కెట్‌లో నిత్యావసరాల ధరలకు పొంతన లేకపోవడంతో ప్రజలు పెదవి విరుస్తున్నారు. వ్యాపార సంస్థలు, వ్యాపారులు పన్నుల్లో తేడాలను అక్రమంగా సొమ్ము చేసుకోకుండా జిఎస్‌టి కౌన్సిల్ పరిధిలో నేషనల్ యాంటీ ప్రాఫిటీరింగ్ అథారిటీ (ఎన్ఎఎ) పని చేస్తుంది. ఈ సంస్థ నిబంధనలు ఉల్లంఘించిన వారికి అవసరమైతే జరిమానాలు విధించాలి. కాని ఈ అధారిటీ ప్రభావం జిల్లాలో ఎక్కడా కన్పించడంలేదు. మరోవైపు వాణిజ్య పన్నుల శాఖ అధికారులు సైతం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ప్రతి వస్తువుపై పాత ధరలు కొత్త ధరలు ముద్రించాల్సి ఉన్నప్పటికీ ఆ దిశగా ఆచరణలో అమలుకు నోచుకోవటం లేదు. ఫలితంగా సూపర్ జిఎస్‌టి పేదల జీవనాన్ని మెరుపర్చలేకపోతోంది.

ఆటో కార్మికులు శాంతించేనా??

ఉచిత బస్సుతో ఉపాధి కోల్పోయిన ఆటో కార్మికులను ఆదుకుంటామని సిఎం చంద్రబాబు తెలిపారు. ఈ మేరకు శనివారం నుంచి 'ఆటో డ్రైవర్ల సేవలో' కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. ఈ పథకంలో భాగంగా ఆటో, క్యాబ్ డ్రైవర్ల ఖాతాలకు రూ.15వేలు చొప్పున జమేసింది. దీనిపై ఆటో కార్మికులు సంతోషంగా లేరు. పాలక పార్టీలకు చెందిన కార్మికులు సైతం ప్రభుత్వ నిర్ణయంపై సుముఖంగా లేదు. ఏడాదికి ఒక్కసారి రూ.15వేలు ఏస్తే ఏడాదంతా కుటుంబాన్ని ఎలా పోషించుకోవాలని వారు ప్రశ్నిస్తున్నారు. దీనికి సర్కారు వద్ద సమాధానం లేదు. ఉపాధికి ఎసరు పెట్టి ఎంగిలి మెతుకులు విది ల్చారంటూ ఆటో వాలాలు వాపోతున్నారు. ప్రభుత్వం అందించే ఉచిత సర్వీసులకు తాము వ్యతిరేకం కాదని తమకు ఉపాధినైనా కల్పించాలని లేదా ఆర్‌టిసిలో ఉద్యోగాలైనా కల్పించాలని వారు కోరుతున్నారు. ఇప్పటికే ఆటోవాలాలు ఉపాధిని కోల్పోయి రోడ్డెక్కారు. ప్రభుత్వం అందించిన సాయంతో శాంతంగా ఉంటారో... లేదా ఉపాధి కోసం మళ్లీ ఉద్యమిస్తారో చూడాలి.

చుట్టుముడుతున్న సీజనల్ వ్యాధులు

జిల్లా ప్రజలను సీజనల్ వ్యాధులు చుట్టుముట్టడంతో ఆనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. గడిచిన రెండు వారాలుగా చలి తీవ్రత పెరిగింది. ఈ నేపథ్యంలో శ్వాసకోస వ్యాధి గ్రస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జ్వర పీడితుల సంఖ్య క్రమ క్రమంగా పెరగటంతో ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఒపిల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ప్రభుత్వ ఆస్పత్రులలో వైద్య సౌకర్యాలు నేతి బీర చందంగా మారాయి. బ్లడ్ టెస్ట్‌లు మొదలుకొని వివిధ రకాల పరక్షలు, మందులు ప్రభుత్వ ఆస్పత్రుల్లో లభించడంలేదు. అత్యధిక మందిని జిల్లాలో ప్రధాన ఆస్పత్రులైన రాజమహేంద్రవరం, కాకినాడకు రిఫర్ చేస్తున్నారు. దీంతో రోగులు వెనకడుగు వేస్తున్నారు. తప్పని సరి పరిస్థితులలో తమ గ్రామాల్లోనే ఆర్‌ఎంపిలు, ఇతర ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారు. ప్రభుత్వ ఆస్పత్రులలో వైద్య సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ వైద్య రంగాన్ని మరింత బలోపేతం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

నిత్యావసరాలు పైపైకి

ఓవైపు కూరగాయల ధరలు, మరో వైపు నిత్యావసర సరుకుల ధరలు కొనుగోలు దారులకు చుక్కలు చూపిస్తున్నాయి. కార్తీక మాసం రాకముందే ధరలు పెరగటం ఆందోళన కల్గిస్తోంది. బహిరంగ మార్కెట్లో అధిక ధరలకు కొనుగోలు చేయలేక అవస్థలు పడుతున్నారు. రైతు బజార్లలో కూరగాయల నాణ్యత లేమి వెంటాడుతోంది. దీనిపై దృష్టి సారించాల్సిన అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టడంలేదు. కూరగాయాలు కేజీ కొనుగోలు చేయాలంటే ఏరకమైనా రూ.50పై మాటే. రైతు బజార్లలో క్వాలిటీ కూరగాయలు ముందుగానే హోటళ్లకు తరలిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. దీన్ని కట్టడి చేయడంలో అధికారుల చొరవ లోపించింది. మరో వైపు బియ్యం ధరలు ఇప్పటికే పెరిగి ప్రజలకు కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయి. ఆదాయానికి మించి నిత్యావసర సరుకులు ధరలు విపరీతంగా పెరగడం తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది.

వీధి కుక్కలతో ప్రజల బెంబేలు

ప్రజాశక్తి-గోపాలపురం

వీధి కుక్కలతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లోనూ కుక్కల సంచారం ఎక్కువైంది. గుంపులుగా తిరుగుతూ ప్రజలపై దాడులకు దిగుతున్నాయి. వాహనాల వెంబడి పరుగులు తీస్తూ బెంబేలెత్తిస్తున్నాయి. ఈ తరుణంలో బైకుపై నుంచి పడి పలువురు గాయపడిన సందర్భాలు కోకొల్లలు. రాత్రి వేళల్లో రోడ్లపైకి రావాలంటే ప్రజలు భయపడుతున్నారు. ఎటు నుంచి దాడి చేస్తాయో తెలీక ప్రాణాలు అరచేతిలో పట్టుకుని రాకపోకలు సాగిస్తున్నారు. దీనికి తోడు కొన్ని కుక్కలు రోగాల బారిన పడ్డాయి. చర్మవ్యాధులు సోకిన కుక్కలు ఇళ్లల్లోకి చొరబడుతున్నాయి. ఈ తరుణంలో వాటి నుంచి వ్యాధులు సోకుతాయేమోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

మండలంలోని గోపాలపురం సామాజిక ఆరోగ్య కేంద్రం, హుకుంపేట పిహెచ్‌సి, అన్నదేవరపేట పిహెచ్‌సిల్లో 2024 ఆగస్టు నుంచి 2025 ఆగస్టు వరకు 1,125 కుక్క కాటు కేసులు నమోదయ్యాయి. మూడు ఆసుపత్రుల పరిధిలో నెలకు సరాసరిన 100 కేసుల వరకూ నమోదవుతున్నాయి. కొంత మంది ప్రయివేటు ఆసుపత్రులకు వెళ్లడంతో ఆ కేసులునమోదు కావట్లేదు.

వీధుల్లో గుంపులుగా తిరుగుతున్న శునకాలు

దీన్ని బట్టి చూస్తే లెక్కలు ఇంకా పెరిగే అవకాశం ఉంది. 2019లో మండ లంలో 1,428 వరకూ కుక్కలు ఉన్నాయని సర్వే చెబుతుంది. 2024 సర్వేకు సంబంధించి ఇంకా లెక్కలు రాలేదు. ప్రస్తుతం మండలంలో 7వేలకు పైగా కుక్కలు ఉన్నట్టు అంచనా.

కానరాని యానిమల్ బర్త్ కంట్రోల్

కుక్కల సంఖ్యను తగ్గించేందుకు శస్త్రచికిత్సలు చేయాల్సి ఉంది. ఒక కుక్కకు శస్త్ర చికిత్స చేయాలంటే రూ.2వేల వరకూ ఖర్చుఅవుతుంది. అంతేకాకుండా శస్త్రచికిత్స చేసిన కుక్కకు ఐదు రోజుల పాటు ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణలో ఉంచాలి. ఇంత ఖర్చుకు నిధులు లేకపోవడంతో అధికారులు కూడా మిన్నకుంటున్నారు. కుక్కలకు శస్త్ర చికిత్సలు చేయాలంటే జిల్లా కేంద్రాల్లో సర్జన్లు మాత్రమే చేయాల్సి రావడంతో మండలంలో ఈ తరహా అడుగులు ముందుకు పడట్లేదు.

వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నాయి

రాబిస్ వ్యాధి అత్యంత ప్రమాదకరం. అది సోకితే ప్రాణాలకు ముప్పు వాటిల్లే అవకాశం ఎక్కువ. కుక్క కరిస్తే నిర్లక్ష్యం చేయరాదు. నాటు మందులు, పసర మందులతో సొంత వైద్యం చేసుకోకూడదు. తప్పనిసరిగా వైద్యులను సంప్రదించి యాంటీ రాబిస్ వ్యాక్సిన్ డోసులు సక్రమంగా వేయించుకోవాలి. సాధ్యమైనంత వరకూ కుక్కలకు దూరంగా ఉండాలి.

\- చైతన్యరాజు, సిహెచ్‌సి, గోపాలపురం

కుక్కలకు వ్యాక్సినేషన్ తప్పనిసరి

పెంపుడు కుక్కలకు తప్పనిసరిగా వ్యాక్సిన్లు వేయించాలి. దీని వల్ల రాబిస్ సోకే అవకాశం తక్కువగా ఉంటుంది. వీధిలో తిరిగే కుక్కల పట్ల జాగ్రత్తగా ఉండాలి. కుక్కకాటు పడగానే వెంటనే వైద్యుడుని సంప్రదించాలి.

\- డాక్టర్ సిహెచ్.శశికుమార్, వెటర్నరీ ఎడి, గోపాలపురం

తాళ్లపూడిలో ఉపాధ్యాయ సంఘాల బైక్ ర్యాలీ

ప్రజాశక్తి - తాళ్లపూడి

ఉద్యోగ, ఉపాధ్యా సమస్యలను పరిష్కరించాలంటూ ఉపాధ్యయ సంఘాల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు తాళ్లపూడిలో శనివారం బైకు ర్యాలీ నిర్వహించారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపై ఈనెల 7న విజయవాడలో జరగనున్న రాష్ట్ర స్థాయి ధర్నాను విజయవంతం చేయాలని తూర్పుగోదావరి జిల్లా ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య డిప్యూటీ జనరల్ సెక్రెటరీ దున్నా దుర్గారావు కోరారు. ఫ్యాప్టో పిలుపు మేరకు ఈ బైకు ర్యాలీ నిర్వహించామన్నారు. తాళ్లపూడి బస్టాండ్ సెంటర్లో గల వాసవి మాత ఆలయం వద్ద నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ మార్కెట్, శ్రీదేవి సినిమా థియేటర్, నటరాజ్ థియేటర్ ప్రక్కిలంక మీదుగా పైడిమెట్ట జంక్షన్, అక్కడ నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకూ ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రభుత్వం చెల్లించాల్సి డిఎ బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. రాజశేఖర్, విజయబాబు, రాజారత్న తదితరుల ఆధ్వర్యంలో ఈ ర్యాలీని నిర్వహించారు.

బైకు ర్యాలీలో పాల్గొన్న ఉపాధ్యాయులు

CHANGE OF NAME

I **SUBHASH CHANDRA JAYANTH VELUGUBANTI, S/o Velugubanti Satyanarayana,** resident of D.No. 12-16-27/2A, 1st Street, Gandhi Nagar, Nidadavole, E.G.District, A.P.-534301, have changed the name of my minor son (aged 3 Years) **MOHIT PRABHAV VELUGUBANTI (Old Name)** to **TIRTHESHA VELUGUBANTI (New Name).** He shall hereafter be known as **TIRTHESHA VELUGUBANTI (New Name).** It is certified that I have complied with other legal requirements in this connection.

సూపర్ జిఎస్‌టిపై అవగాహన

నల్లజర్ల : మండలంలో అన్ని గ్రామాల్లోనూ మహిళా సంఘాల సభ్యులకు సూపర్ జిఎస్‌టిపై శనివారం అవగాహనా సమావేశాలను నిర్వహించారు. ప్రకాష్‌రావు పాలెంలో నాలుగు గ్రామ సంఘాలకు విఒఎ కె.కనకవయ్యారి ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. జిఎస్‌టి తగ్గింపుతో సరుకులు తగేగ అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాన్ విక్టర్‌బాబు వార్డు సభ్యులు దాసు కనకాచార్యులు, విఆర్ఒ మూర్తి, వెల్ఫేర్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఎపిఎం శ్యాంసుందర్, సిసి పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు కోసం రాస్తారోకో చేస్తున్న నాయకులు

రోడ్డు సమస్య పరిష్కారం కోసం రాస్తారోకో

దేవరపల్లి : రోడ్డు సమస్యను పరిష్కరించాలంటూ శనివారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి ఎస్.భగత్ మాట్లాడారు. త్యాజంపూడి-ఎర్నగూడెం రోడ్డును రెండు నెలల్లో పూర్తి చేస్తామని ఎంఎల్ఎ మద్దిపాటి వెంకటరాజు హామీ ఇచ్చారన్నారు. ఈ సమస్యపై గత నెల 23న రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించామన్నారు. సమావేశం నిర్ణయంలో భాగంగా నేడు రాస్తారోకో చేపట్టామన్నారు. రోడ్డు సమస్య పరిష్కారం కోసం ఎంఎల్ఎ స్పందించడం హర్షణీయమన్నారు. పదేళ్లుగా ఈ రోడ్డుతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. త్యాజంపూడి ఉప సర్పంచ్ కుసులూరి సతీష్ మాట్లాడుతూ ఎంఎల్ఎ హామీని నిలబెట్టుకునే ప్రయత్నం చేయాలన్నారు. లేకుంటే నిరవధిక బైటాయింపు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పల్లి రత్నారెడ్డి, వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షులు పోతుల కృష్ణారెడ్డి, డివైఎఫ్ఐ గ్రామ కమిటీ అధ్యక్షులు గట్టెం నాని, సిఐటియు మండల నాయకులు అయినపర్తి శ్రీనివాసరావు రైతు సంఘం నాయకులు పి.సత్యనారాయణ, ఎస్.శ్రీనివాసరావు, సొసైటీ మాజీ అధ్యక్షులు కె.శోభన్, డివైఎఫ్ఐ నాయకులు పి.సోమశేఖర్ ఎస్.రమేష్‌బాబు, వ్య.కా.సం నాయకులు రత్నాజీ పాల్గొన్నారు.

జాతీయ అవార్డులు రావడం అభినందనీయం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

పాఠశాలకు జాతీయ స్థాయి అవార్డులు లభించడం అభినందనీయమని మోర్త ఉన్నత పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్ అన్నారు. జీవశాస్త్ర ఉపాధ్యాయునిగా పనిచేసి, ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన ఆకొండి వెంకటసత్యసుబ్బారావు, లలితా పరమేశ్వరి దంపతులను పాఠశాలలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుబ్బారావు ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దారన్నారు. ఎంఇఒ సిహెచ్.సక్కేనారాజు మాట్లాడుతూ విధి నిర్వహణ అనంతరం ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరి అన్నారు. ఎంఇఒ-2 శారదాజ్యోత్స్న మాట్లాడుతూ సుబ్బారావు శేష జీవితం సుఖసంతోషాలతో కొనసాగాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ ఆకుల నరసింహారావు, స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు

లింకు దస్తావేజులు పోయినవి

నా క్లయింటు అయిన మాకే నరసింహమూర్తి, S/o. ముత్యాలు, డో.నెం. 4-83, చల్లపల్లి గ్రామము, ఉప్పలగుప్తం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా గారు నాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా క్లయింటు ఆస్తి అనగా ది. 23-01-1999 సం॥ము తేదీన కాకినాడ సబ్ రిజిష్టర్ ఆఫీసులో చేరిన నా క్లయింటు చల్లపల్లి గ్రామము, ఉప్పలగుప్తం మండలం కాపురస్తులు కాకినాడ జగన్నాధపురం చిన్నం వీర వెంకట ప్రతాప్‌రెడ్డి, భార్య శ్రీమతి చిన్నం పార్వతి అనురాధ గార్ల వల్ల క్రయం పొంది దఖలు పడిన సర్వే నెం. 65/2, 66/3, 4, 5 మరియు 68/1ర్లు బాపతు య. 1.60 ట్లు భూమి నెం. 36/84రుగా లేఅవుటు ప్లాటు నెం. 52రు, దాఖలా 311 చ॥గ॥ లేక 260.03 చ॥మీ॥ దస్తావేజు నెం. 384/1999 కి లింకు డాక్యుమెంట్లు 2368/1985, 912/1998 పడిపోయినవి. నా క్లయింటు జిరాక్స్ నిమిత్తం నా క్లయింటు వలసపాకల గ్రామము నుండి సర్పవరం జంక్షన్ వచ్చేసరికి ది. 11-9-2025న పడిపోయినవి. ఎంత వెతికిన దొరకలేదు. కావున ఎవరికైన దొరికిన ఎడల నా క్లయింటుకు గాని, ఈక్రింది అడ్రసుకు గాని తెలియజేయగలరు. ఈ ఆస్తిపై ఎటువంటి తనఖాలు గాని, బ్యాంకు లోన్లు గాని లేవు.

దండంగి రామారావు, అడ్వకేటు
తిమ్మాపురం, సెల్: 9912619911

పత్రికా ప్రకటన



కీ॥శే॥ యాళ్ళ చింతాలు (లేటు)

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఉప్పలగుప్తం మండలం, భీమనపల్లి గ్రామపంచాయతి, వడ్డి చెరువు, డో.నెం. 8-4 కాపురస్తులు యాళ్ళ చింతాలు, S/o. వెంకన్న గారి కుమారుడు యాళ్ళ సత్యనారాయణ ఇచ్చిన పత్రికా ప్రకటన.

నా తండ్రి **యాళ్ళ చింతాలు** గారు భీమనపల్లి పంచాయతీ, వడ్డి చెరువు గ్రామంలో మా ఇంటి వద్ద 10-9-1995 సం॥రంలో మరణించారు. వీరి మరణం భీమనపల్లి గ్రామపంచాయతీ నందు నమోదు కాలేదు. ఏమైనా అభ్యంతరాలు ఉన్న ఎడల పది రోజులలో తెలియజేయగలరు.

ఇట్లు: యాళ్ళ సత్యనారాయణ
S/o. చింతాలు (లేటు), డో.నెం. 8-4,
భీమనపల్లి, వడ్డి చెరువు గ్రామం, ఉప్పలగుప్తం మండలం
సెల్: 9502312685

మహారాజశ్రీ 3వ అదనపు జిల్లా జడ్జి, కాకినాడ వారి కోర్టులో
ARB E.P. 633 of 2024 in ARBITRATION CASE No.563 of 2013
Between:
M/s. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
(పూర్వం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్) తరపున సీనియర్ బిజినెస్ మేనేజర్ మరియు పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్ వెంకట రమణ కె, శ్రీ బాల ఈఎన్‌టి హాస్పిటల్ ఎదురుగా, దంటు వారి వీధి, కాకినాడ జె.సి.జె.సి. లిమిట్స్ **...డి.హెచ్.ఆర్**
మరియు
1. **చమ్మంగి దుర్గ, భర్త:** సత్యా ప్రసాద్, వయస్సు: 40 సం॥రు॥లు, వ్యాపారం, డోర్ నెం.51-4-15, నక్కా వారి వీధి, జగన్నాయక్‌పూర్, కాకినాడ జె.సి.జె.సి. లిమిట్స్
2. **బొడ్డు వీరబాబు, తండ్రి:** అప్పారావు, వయస్సు: 47 సం॥రం॥లు, వ్యాపారం, డోర్.నెం.: ఎల్.284, వార్డ్ నెం.4, కొవ్వూరు, కాకినాడ జిల్లా-533016 కాకినాడ జె.సి.జె.సి.లిమిట్స్ **...జె.డి.ఆర్స్**

పై నెంబరు గల ఆర్బిట్రేషన్ అవార్డ్ తాలూకు సొమ్మును వసూలు ఇప్పించవలసిందిగా కోరుతూ డి.హెచ్.ఆర్. దాఖలు చేసిన ఇ.పి.లో 2వ జె.డి.ఆర్/ ప్రతివాదికి మహారాజశ్రీ పైన తెలిపిన కోర్టు వారు పలుమార్లు 0.21 Rule 37 C.P.C ప్రకారం నోటీసులు పంపినప్పటికి సదరు 2వ జె.డి.ఆర్. తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. పై నెంబరు ఇ.పి. ది. **06-10-2025** తేదీన వాయిదా అయి ఉన్నది. కావున మీరు పై తేదీన పైన తెలిపిన కోర్టులో ఉదయం 10.30 ని॥లకు హాజరై ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేని ఎడల పై ఇ.పి. తమ పరోక్షమున తీర్మానము చేయబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

పుట్రేవ్ అజేయ్‌కుమార్,
కడలి దుర్గార్జున్, పిల్లి రేవతిదేవి, అడ్వకేట్స్,
కాకినాడ మహమ్మద్ ఆలీ వీధి, గాంధీనగర్,
ది.03-10-2025 కాకినాడ. సెల్: 94944 85234

In the Court of the V Additional Junior Civil Judge at Kakinada
O.S. No. 798/2024

Between:
Canara Bank (Previously Syndicate Bank) Temple Street, Main Branch & Authorized Officer, Kakinada, Rep. by its Senior Manager, Karri Viswakala ***...Plaintiff***
AND
M/s. Devi Auto Agencies, Rep. by its Proprietor, Mullu Pavan Kumar and another ***...Defendants***

To:
Defendants:
D-1: M/s. Devi Auto Agencies, Rep. by its Proprietor Mullu Pavan Kumar, S/o. Venkateswara Rao, Business, D.No. 19-4-3, Bank peta, Opp. HP Petrol Bunk, Cinema Road, Kakinada - 533001.
D-2: Pedapudi Satyanarayana, S/o. Appa Rao, Business, D.No. 19-4-102, Cinema Road, Bank Peta, Kakinada 533001.

పై నెంబరు దావాలో 1వ మరియు 2వ ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 13-10-2025వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టు వారి ద్వారా హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వేగుళ్ళ వెంకట రమణమూర్తి
అడ్వకేట్, గాంధీనగర్
కాకినాడ, సెల్: 9866033899

పత్రికా ప్రకటన

కీ॥శే॥ మాకే దుర్గారావు (లేటు)

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఉప్పలగుప్తం మండలం, ఉప్పలగుప్తం గ్రామపంచాయతి, మధుర పేట, డో.నెం. 6-98 కాపురస్తులు మాకే అమ్మాజీ, W/o. దుర్గారావు గారి భార్య ఇచ్చిన పత్రికా ప్రకటన.

నా భర్త **మాకే దుర్గారావు** గారు ఉప్పలగుప్తం పంచాయతీ, మధుర పేట గ్రామంలో మా ఇంటి వద్ద 05-4-1989 సం॥రంలో మరణించారు. వీరి మరణం ఉప్పలగుప్తం గ్రామపంచాయతీ నందు నమోదు కాలేదు. ఏమైనా అభ్యంతరాలు ఉన్న ఎడల పది రోజులలో తెలియజేయగలరు.

ఇట్లు: మాకే అమ్మాజీ, W/o. దుర్గారావు (లేటు)
డో.నెం. 6-98, ఉప్పలగుప్తం పంచాయతీ,
మధురపేట గ్రామం, ఉప్పలగుప్తం మండలం
సెల్: 9908361327

ప్రకటన
మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో: పిఠాపురం
ఇ.పి. నెం.69/2019, ఒ.ఎస్.నెం.246/2015

మధ్యన:
కొంజర్ల కొండబాబు ***...పిటీషనర్/3rd పార్టీ***
మరియు
గింజాల రాజు మరియు ఇతరులు ***...రెస్పాండెంట్***
రెస్పాండెంట్ నెం-2/JDr:
2: పసుపులేటి అనీల్ అనే అనీల్‌కుమార్ అనే అప్పారావు, తండ్రి: ఆదినారాయణ, వయస్సు 36 సం॥లు, హిందూ, వ్యాపారం, డో.నెం.5-15, బిసి కాలనీ, గంగాలమ్మ గుడి దగ్గర, వలసపాకల, కాకినాడ రూరల్ మండలం.

పై నెంబరు వ్యాజ్యంలో 2వ రెస్పాండెంటు అయిన మీకు, మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు ఎన్నిమార్లు నోటీసులు జారీ చేసినా నోటీసు అమలు కాకుండా తప్పించుకొనుచున్నారు. అందువలన మీరు స్వయముగా గాని లేదా న్యాయవాదుల ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట **ది.10-10-2025వ సం॥రం తేదీని ఉదయం 10.30 ని॥లకు** హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును. కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము తెలియజేయడమైనది.

వాయిదా: 10-10-2025

జి.డి.ప్రసన్నకుమార్, అడ్వకేట్
పిఠాపురం, సెల్: 9395389211

ప్రకటన
మహారాజశ్రీ పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
H.M.O.P. 134/2024

Between:
చోడిశెట్టి (గెద్దమూరి) కృష్ణవేణి ***-పిటిషనర్***
మరియు
చోడిశెట్టి శ్రీనివాసు ***-రెస్పాండెంటు***
To:
చోడిశెట్టి శ్రీనివాసు, S/o. లేటు సత్యనారాయణ, 40 సం॥లు, డో.నెం. 70-2-90, ఆకులవారి వీధి, రమణయ్యపేట, సర్పవరం జంక్షన్, కాకినాడ రూరల్ ***-రెస్పాండెంటు***

పై నెంబరు కేసులో శ్రీ కోర్టు వారి ఆర్డర్ ప్రకారం పిటిషనర్ ఎన్నిమార్లు నోటీసు బేటాలు కట్టిననూ మీరు అందుకోకుండా తిప్పివేయుచున్నందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ఈ నోటీసు పూర్వకముగా తెలియజేయునది ఏమనగా, మీరు స్వయంగా గాని, న్యాయవాది కృతముగా గాని **ది. 16-10-2025వ తేదీన పైన తెలిపిన శ్రీ కోర్టు వారి ఎదుట ఉదయం గం॥ 10.30 ని॥లకు** హాజరుగా ఉండవలయును. అట్లు కాని ఎడల దావాను మీ పరోక్షమున తీర్మానించెదరని రూఢీగా నమ్మవలయును.

కొత్తకోట సత్య సూర్యనారాయణ
అడ్వకేట్, పిఠాపురం

ప్రకటన
మహారాజశ్రీ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, పిఠాపురం
O.S. 68/2024

Between:
Yenuganti Venkateswara Rao ***...Plaintiff***
AND
D-1: Bejawada Atchutam & Others
D-2: Adapa Bangaram, W/o Nagu, age 25 years, House wife, P.Rayavaram, Pithapuram Mandal
D-3: Bejawada Yesodha, D/o. Bejawada Satyanarayana, age 16 years, P.Rayavaram, Pithapuram Mandal (3rd defendant beeing mother represented by guardian her mother B.Atchutam) ***...Defendants***

పై నంబరు దావాలో 2, 3 ప్రతివాదులుకి ఎన్నిమార్లు సమన్లు చేసినను 2, 3 ప్రతివాదులు తీసుకొనుటకు నిరాకరించినందున శ్రీ కోర్టు వారు I.A. 432/2025 లో ఆర్డర్స్ ప్రకారం పై 2, 3 ప్రతివాదులకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా, పై నంబరు దావాలో 2, 3 ప్రతివాదుల హాజరు నిమిత్తం ది. 07-10-2025 కలదని, కావున ఆక్షేపణలు ఉన్నచో ప్లీడరు ద్వారా గానీ, స్వయంగా గాని పై కోర్టులో వాయిదా తేదీ అయిన **07-10-2025వ తేదీన ఉదయం 10.30** నుండి హాజరు కావలెను అని ఇందుమూలంగా మీకు తెలియజేయడం అయినది. లేనిచో శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున తదుపరి చర్యలు తీసుకోబడును అని రూఢీగా నమ్మవలెను.

వాయిదా తేది: 07-10-2025

ఎ.వి.రామారావు
పిఠాపురం Advocate for Plaintiff
ది.04-10-2025 పిఠాపురం

In the Court of the V Additional Junior Civil Judge at Kakinada
O.S. No. 831/2024

Between:
Canara Bank (Previously Syndicate Bank) Dairy Farm Centre Branch, Kakinada, Rep. by its Senior Branch Manager & its authorized attorney, Akondi Kanakeswarudu ***...Plaintiff***
AND
Kuramdasu Anand and another ***...Defendants***

To:
Defendants:
D-1: Kuramdasu Anand, S/o. K.Appa Rao, Proprietor of Sri Vishnu Priya Kirana & General Stores, R/o. D.no. 1-422/1, Rayudupalem, Kakinada - 533005.
D-2: Avala Murthy, S/o. Appa Rao, R/o. D.No. 1-422/1, Near Kamala Convent, SRMT Colony, Rayudupalem, Kakinada.

పై నెంబరు దావాలో 1వ మరియు 2వ ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 13-10-2025వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టు వారి ద్వారా హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వేగుళ్ళ వెంకట రమణమూర్తి
అడ్వకేట్, గాంధీనగర్
కాకినాడ, సెల్: 9866033899

మహారాజశ్రీ రాజమహేంద్రవరం గౌరవనీయులైన ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
యస్.ఓ.పి. నెం. 6/2025

పార్టీలు:
భమిడి కామేశ్వరరావు **...పిటీషనరు**
మరియు
భమిడి వెంకట రత్నం మరియు వగైరాలు **...రెస్పాండెట్లు**

1) భమిడి వెంకట రత్నం, (తండ్రి) (లేటు) భమిడి మేడ దక్షిణామూర్తి, డోరు నెం.2-65 రు, ముంగండ, పి.గన్నవరం మండలం.
2) భమిడి సుబ్బారావు, (తండ్రి) (లేటు) భమిడి మేడ దక్షిణామూర్తి, డోరు నెం.2-65 రు, ముంగండ, పి.గన్నవరం మండలం.
3) గుడిమెట్ల హైమావతి, (తండ్రి) (లేటు) భమిడి మేడ దక్షిణామూర్తి, (భర్త) (లేటు) గుడిమెట్ల సూర్యనారాయణ, డోరు నెం. 2-65 రు, ముంగండ, పి.గన్నవరం మండలం.

పై పిటీషనరు రెస్పాండెంట్లు పై వారి తండ్రి గారు భమిడి మేడ దక్షిణామూర్తి మరణించినందున పిటీషనరు అయిన భమిడి కామేశ్వరరావును వారసుడిగా డిక్లేర్ చేయమని దాఖలు చేసిన పిటీషను పై కోర్టులో ది. 22-10-2025వ తేదీ కు వాయిదా అయి వున్నది. కావున పై పిటీషనులో ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్న యెడల పై కోర్టు ఎదుట **ది. 22-10-2025వ తేదీ ఉదయం గం॥ 10-30 ని॥లకు** స్వయముగా గాని, ప్లీడర్ గారి ద్వారా గాని హాజరై తమ అభ్యంతరములు తెలియపర్చు కోగలరు. లేని యెడల పై పిటీషను పిటీషనరు తరపున నిర్ధారింపబడును.

జె.బి.యస్.బాపూజీ, అడ్వకేట్,
డోర్ నెం.23-16-39/3, ఫ్లాటు నెం.102
అమరావతి రెసిడెన్సీ, హరిపురం,
రాజమహేంద్రవరం రాజమహేంద్రవరం
ది.24-9-2025 సెల్:9866472266

మహారాజశ్రీ 7వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.S. No. 80/2025

Between:
1. Danam Sadhana
2. Danam Karthikeya Chandra sekhar
3. Danam Jishnav Chowdari

(Plaintiffs 2 and 3 are being minors Represented by their mother / narural Guardian)
...Plaintiff
AND
1. District Registrar of Births and Deaths, Alluri Seetha Rama Raju District.
2. The Thasildar, Alluri Seetha Rama Raju District.
3. The Collector, Alluri Seetha Rama Raju District.
4. Dy.Director (A/cs), CRPF, New Delhi, Plot No. 14, PSP-2, Sector-23, Rohini New Delhi.
...Defendants

పై నెంబరు దావాలో భార్య భర్తలు అయిన శ్రీ దానం శివరామకృష్ణ, దానం సాధన లకు 1) దానం కార్తికేయ చంద్రశేఖర్, 2) దానం జిష్ణవ్ చౌదరి అను ఇద్దరు పిల్లలు ఉండి ఉన్నారు. దానం శివరామకృష్ణ CRPF ఉద్యోగిగా పని చేస్తున్నారు. తన సెలవులు అనంతరం తూ॥గో॥జిల్లా నెల్లిపూడి గ్రామం గంగవరం మండలం, ప్రస్తుతం అల్లూరి సీతారామరాజు జిల్లా తన స్వగ్రామంనకు వచ్చి తిరిగి తన ఉద్యోగం నిమిత్తం బయలుదేరి వెళుతూ దిమాపూర్ రైల్వేస్టేషన్‌లో దిగి 20-5-2017వ తేదీన ఇంఫాల్ వెళ్ళుటకు ఒక ప్రైవేట్ వాహనము ఎక్కి ఉన్నాడు. దర్మిలా అప్పటినుండి కనబడుటలేదు మరియు అతని సెల్‌ఫోన్ కూడా పనిచేయడం లేదు. ఈ విషయం దానం సాదన ఇంఫాల్ పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు రిజిస్టర్ (FIR) చేసుకొని యున్నారు. అప్పటినుండి ఎంత వెతికిన కనిపించలేదు. అతని ఆచూకీ తెలియలేదు. కనుక శ్రీ దానం శివరామకృష్ణ మిస్సింగ్‌ను డెత్‌గా డిక్లేరు చేయమని పై కోర్టు వారి ఎదుట దావా దాఖలు చేసుకొనియున్నారు. కావున సదరు **దావా 10-11-2025వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు వాయిదా కలదు.** కావున దానం శివరామకృష్ణ కనపడకపోవడంపై గంగవరం మరియు తూ॥గో॥జిల్లా రాజమండ్రి పరిసర ప్రాంత ప్రజలకు ఎవరికైన అభ్యంతరములు ఉన్న ఎడల మీరు గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని కోర్టు వారి ముందు హాజరై మీ అభ్యంతరములను తెలియపర్చవలసిందిగా యావన్మందికి తెలియజేయడమైనది. లేని ఎడల సదరు దావా పై కోర్టు వారు చట్ట ప్రకారం తదుపరి చర్యలు తీసుకొందురు.

బి.వి.సుభద్ర, అడ్వకేట్
రాజమండ్రి ఆర్యాపురం, రాజమండ్రి
04-10-25 సెల్: 9849638630